ప్రభాత **జయభేరి**

తెలుగు దినపత్రిక

jayabheridaily.com

సంపుటి : 01
సంచిక : 57
పేజీలు : 4
వెల : 4

మల్కాజిగిరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

గురువారం, 07-09-2023



జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్‌లో
నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....

**విలేకర్లు కావలెను**

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com

9391 544 889 call me


# నిన్న ప్రెసిడెంట్ ఇవాళ ప్రైమ్ మినిస్టర్



**జయభేరి, న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6**

సెప్టెంబర్ 9, 10వ తేదీల్లో జీ20 సదస్సు జరగనున్న సంగతి తెలసిందే. అయితే జీ20 డిన్నర్ మీటింగ్ ఆహ్వానంలో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు బదులుగా ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని రాష్ట్రపతి ద్రౌపది ముర్మును పేర్కొవడం రాజకీయంగా సంచనం రేపిన సంగతి తెలిసిందే. ఇండియా పేరు కేంద్ర ప్రభుత్వం మార్చాలని ప్రయత్నిస్తోందటూ విపక్ష పార్టీలు పెద్ద ఎత్తున విమర్శలు చేశాయి. అయితే ఇప్పుడు తాజాగా మరో వివాదం మొదలైంది.సెప్టెంబర్ 9, 10వ తేదీల్లో జీ20 సదస్సు జరగనున్న సంగతి తెలసిందే. అయితే జీ20 డిన్నర్ మీటింగ్ ఆహ్వానంలో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు బదులుగా ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని రాష్ట్రపతి ద్రౌపది ముర్మును పేర్కొవడం రాజకీయంగా సంచనం రేపిన సంగతి తెలిసిందే. ఇండియా పేరు కేంద్ర ప్రభుత్వం మార్చాలని ప్రయత్నిస్తోందటూ విపక్ష పార్టీలు పెద్ద ఎత్తున విమర్శలు చేశాయి. అయితే ఇప్పుడు తాజాగా మరో వివాదం మొదలైంది. ఇక వివరాల్లోకి వెళ్తే.. ఏసియన్‌ఇండియా సమ్మిట్, ఈస్ట్ ఏసియా సమ్మిట్ లకు ప్రధాని మోదీ బుధవారం, గురువారం నాడు వరసగా హాజరుకావాల్సి ఉంది. అయితే ఇందుకోసం ఓ ప్రకటన విడుదల చేశారు. అందులో భారత ప్రధానిని.. ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ ఇండియాకు బదులుగా మిగతా 2 లో

# జమిలి ఎన్నికలపై కేంద్ర ప్రభుత్వం




# ఓ నిర్ణయానికి వచ్చిందా?

2 లో

**జమిలి ఎన్నికలపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చిందా? మూడు నాలుగు నెలల ముందే ఈ అంశంపై పని ప్రారంభించిందా? రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఉత్త నాటకమేనా?** అంటే అవుననే సమాధానం వస్తున్నది. కొన్ని నెలలుగా బీజేపీ సీనియర్లతోపాటు కమిటీ అధ్యక్షుడు, మాజీ రాష్ట్రపతి కదలికలను గమనిస్తే దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించాలని మోదీ సర్కారు ఎప్పుడో నిర్ణయించుకొన్నదని అర్థమవుతుంది. ఏదో చట్టబద్ధంగా, పద్ధతి ప్రకారం వ్యవహరిస్తున్నామని ప్రజలకు చెప్పేందుకే కమిటీ పేరుతో నాటకం మొదలుపెట్టిందని తెలుస్తున్నది.

# మార్పు మీనుంచే రావాలి సుమా

## ఎమ్మెల్సీ కవితకు వైఎస్ షర్మిల రెడ్డి లేఖ



**జయభేరి, హైదరాబాద్ :**

మహాత్మా గాంధీ చెప్పినట్లు మీరు చూడాలి అనుకుంటున్న మార్పు, మీ నుంచే మొదలు పెట్టండని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల రెడ్డి ఎమ్మెల్సీ కవితకు సూచించారు. ఈ మేరకు ఆమె కవితకు లేఖ రాసారు. మీ పార్టీ పుట్టిన దగ్గర నుంచి 5శాతం కూడా మహిళలకు సీట్లు ఇవ్వలేదు. నా అభిప్రాయంతో పాటు,ఇటీవల బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితా సైతం పంపుతున్నా. జాబితా తో పాటు ఒక కాలిక్యులేటర్ లింక్ సైతం మిగతా 2 లో

# ఎన్నికల వేళ.. విమోచనం పరేడ్ గ్రౌండ్స్ కు భలే.. భలే

**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 6**

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ కేంద్రంగా కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ పొలిటికల్ వార్ మొదలైంది. సీడబ్ల్యూసీ సమావేశాల తర్వాత... సెప్టెంబర్ 17న పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించాలని కాంగ్రెస్ నిర్ణయించింది. దీని కోసం మూడు రోజుల క్రితం రక్షణ శాఖకు కాంగ్రెస్ పార్టీ దరఖాస్తు చేసుకుంది. అదే రోజు బీజేపీ కూడా పరేడ్ గ్రౌండ్స్ లోనే... తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలన్న లక్ష్యంతో ఉంది. గతేడాది పరేడ్ గ్రౌండ్స్‌లోనే కేంద్రం ఆధ్వర్యంలో బీజేపీ సభ నిర్వహించింది. సెప్టెంబర్ 17న హైదరాబాద్ లో పోటాపోటీ కార్యక్రమాలతో రాజకీయం వేడెక్కింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 115 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపికపై స్క్రీనింగ్ కమిటీ కసరత్తు చేస్తోంది. బీజేపీ అభ్యర్థుల ఎంపిక పనిలో నిమగ్నమైంది. ఎన్నికల సమరశంఖం పూరించడమే కాకుండా... పార్టీ శ్రేణుల్లో ఆత్మస్థైర్యం నింపాలని నిర్ణయించుకుంది. సీడబ్ల్యూసీ సమావేశాలను ఈ నెల 17న సాయంత్రం హైదరాబాద్ సమీపంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయబోతోంది. హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో సభ నిర్వహించేందుకు అనుమతి కోరామన్నారు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. ఈ నెల 6న కేసీ వేణుగోపాల్ హైదరాబాద్ వచ్చి... బహిరంగ సభ, సీడబ్ల్యూసీ సమావేశంపై సమీక్ష నిర్వహించనున్నారు. సీడబ్ల్యూసీ సమావేశానికి వచ్చే నేతలు ఈనెల 18 నుంచి ప్రచారం చేస్తారని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఒకే రోజున ప్రత్యర్థి పార్టీల నేతల స్పీచ్‌లు ఉంటున్నందున రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరిపే విమోచనా దినోత్సవాలపై ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. తెలంగాణ చరిత్రలో సెప్టెంబరు 17కు ప్రాధాన్యత ఉంది. నిజాం పాలన అంతమై భారత యూనియన్‌లో హైదరాబాద్ రాష్ట్రం విలీనమైన రోజును... ఒక్కో పార్టీ ఒక్కో విధంగా పాటిస్తోంది. విలీనం, విమోచనం, విద్రోహం లాంటి చర్చలు దీర్ఘకాలంగానే సాగుతూనే ఉన్నాయి. బీజేపీ సెప్టెంబరు 17ను విమోచనా దినం గా పరిగణిస్తోంది. అధికార బీఆర్ఎస్ మాత్రం జాతీయ సమైక్యతా దినంగా ఉత్సవాలు నిర్వహిస్తోంది. అటు కాంగ్రెస్ పార్టీ... ఇటు బీజేపీ నేతలు పరేడ్ గ్రౌండ్ కోసం పోటీ పడుతున్నాయ్. రక్షణ శాఖ అధికారులు ముందు దరఖాస్తు చేసుకున్న కాంగ్రెస్ పార్టీకి అనుమతిస్తారా ? లేదంటే బీజేపీ సభకు గ్రీన్ సిగ్నల్ ఇస్తారా అన్నది ఆసక్తికరంగా మారింది.

# లెక్కలు తప్పాయా

## కరెంట్.. ఆర్థిక సమస్యలు



**జయభేరి, విజయవాడ, సెప్టెంబర్6**

అధికారంలో ఉన్న పార్టీ ఎన్నికలకు వెళ్లే ముందు తీసుకునే జాగ్రత్తలు చాలా పక్కాగా ఉంటాయి. ముందుగా ప్రజలకు కనీస అవసరాల విషయంలో ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకుంటారు. అంటే కరెంట్, నీరు వంటివి. ఇందు కోసం పక్కా ప్రణాళికలు వేసుకుంటారు. ఎందుకంటే వీటిలో తేడా వస్తే ప్రజల ఆగ్రహం ఎక్కువగా కనిపిస్తుంది. అదే సమయంలో సంక్షేమపథకాలను సమయానికి అందించడమే కాదు.. అవసరం అయితే ఒకటి, రెండు ప్రారంభిస్తారు కూడా. అయితే ఈ రెండు విషయాల్లో ఏపీ ప్రభుత్వం మిగతా 2 లో



2 లో

# అనుమానస్పద ఆత్మహత్యలు

# బీసీలకు 34 సీట్లు సాధ్యమేనా

**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 6**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి ఇది నిజంగా తలనొప్పి వ్యవహారమే. తెలంగాణలో ఉన్న అసెంబ్లీ సీట్లు 119. ఇందులో ఎస్సీ, ఎస్టీ రిజర్వ్‌డ్‌సీట్లు 31. కనీసం 35 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ సీనియర్లకు టికెట్లు ఇవ్వాల్సిందే. వాళ్లంతా అగ్రవర్ణ నేతలే. ఈ 66 సీట్లలో బీసీలకు నో ఛాన్స్. ఇక మొన్న కాంగ్రెస్ టికెట్ కోసం జరిగిన దరఖాస్తుల ప్రక్రియలో 11 నియోజకవర్గాల్లో ఎక్కడా ఒక్క బీసీ నేత కూడా టికెట్ కోసం అప్లై చేయలేదు. అంటే.. ఈ 77 సీట్లలో బీసీలకు టికెట్లు ఇవ్వడం అసాధ్యం. ఇక మిగిలింది 42 సీట్లు. ఈ 42లో 34 సీట్లు బీసీలకే ఇవ్వాల్సి ఉంటుంది. ఏం.. అంత కచ్చితంగా 34 సీట్లు బీసీలకు ఎందుకు ఇవ్వాలి? గతేడాది ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ప్రకటించింది కాంగ్రెస్ పార్టీ. దీని ప్రకారం ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలోని రెండు అసెంబ్లీ స్థానాల్లో కచ్చితంగా బీసీలకు టికెట్లు ఇచ్చి తీరాలి. తెలంగాణలో 17 పార్లమెంట్ నియోజకవర్గాలున్నాయి. ఒక్కో ఎంపీ సెగ్మెంట్లో రెండు చొప్పున మొత్తం 34 సీట్లు బీసీలకు ఇవ్వాలి. సాధ్యమేనా? మిగిలిన వారికి అవకాశం ఉన్నదే 42 స్థానాలు. అందులో 34 మంది బీసీలకు టికెట్లు ఇవ్వగలరా? అంత బలమైన నేతలు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారా? ఏ ప్రాతిపదికన లెక్కలు కట్టారో గానీ.. ఈసారి కచ్చితంగా 34 సీట్లు బీసీలకు ఇస్తామని బల్లగుద్ది



మరీ చెప్పారు.తెలంగాణలో సగం జనాభా బీసీలే. కాని, పొలిటికల్‌గా రెడ్డి సామాజిక వర్గానిదే డామినేషన్. అందుకే, తెలంగాణలో బీసీలకు ఎక్కువ స్థానాలు కేటాయించలేని పరిస్థితి ఉందనేది రాజకీయ విశ్లేషకుల వాదన. నల్లగొండ పార్లమెంట్ సెగ్మెంటే ఒక ఉదాహరణ. ఈ పార్లమెంట్ నియోజకవర్గం కింద ఏడు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. దేవరకొండ తప్ప మిగిలినవన్నీ నాన్‌రిజర్వ్డ్ సెగ్మెంట్లే. నల్లగొండ, సూర్యాపేట, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, హుజూర్ నగర్, కోదాడ అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీసీలను కూడా మిగతా 2 లో

ప్రభాత జయభేరి
jayabheridaily.com

▶▶ మొదటిపేజీ తరువాయి

# నిన్న ప్రెసిడెంట్.. ఇవాళ ప్రైమ్ మినిస్టర్

ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ భారత్‌గా పేరు మార్పు చేశారు. దీంతో ఇప్పటికే పేరు మార్పుతో ఉన్న వివాదం మరింత ముదిరినట్లైంది.20వ ఏసియన్‌ఇండియా సమ్మిట్, ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ ఇండియా ఈ రెండు పదాలను కూడా ఒకే ప్రకటనలో విడుదల చేయడంతో కాంగ్రెస్ పార్టీ తప్పుబట్టింది. ప్రధాని మోదీ ప్రభుత్వం ఎంతటి గందరగోళంలో ఉన్నారో అర్థమవుతుందని చెప్పింది. ఇండియా అనే పేరుతో విపక్షాలు ఏకమయ్యాయని అందుకే బీజేపీ నాయకులు డ్రామా చేస్తున్నారని ఆరోపిస్తోంది. ఇదిలా ఉండగా.. జీ20 డిన్నర్ మీటింగ్ కోసం రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు అధికారులు ఆహ్వానాన్ని పంపగా.. అందులో ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని సంభోదించారు. సెప్టెంబర్ 18 నుంచి 22 వరకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించున్నారు. అయితే ఇందులో ఇండియా పేరును భారత్‌గా మార్చాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని జోరుగా ప్రచారం నడిచింది. ఇదిలా ఉండగా మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు 28 విపక్ష పార్టీలు ఏకమైన సంగతి తెలిసిందే. అయితే విపక్ష పార్టీలు తమ కూటమికి ఇండియా అని పేరు పెట్టుకోవడం వల్లే.. బీజేపీ దేశం పేరు మారుస్తోందని విపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు. మరోవైపు తమ కూటమి పేరును త్వరలోనే భారత్‌గా పేరు మారుస్తామని పలువురు నాయకులు చెబుతున్నారు

**రాజ్యంగ్ చదవండి...**

విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ లో పలు కీలక విషయాలు ప్రస్తావించారు. ఇండియా పేరుని భారత్‌గా మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న వాదనల నేపథ్యంలో ఆయన క్లారిటీ ఇచ్చారు. రాజ్యాంగంలో "భారత్"అనే పేరు మెన్షన్ చేసే ఉందని తేల్చి చెప్పారు. సెప్టెంబర్ 9న జీ 20 సదస్సు ముగియనుంది. ఈ సందర్భంగా విపక్షాలకు ప్రత్యేక విందుకు ఆహ్వానించారు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. అయితే...ఈ ఇన్విటేషన్ కార్డ్‌లో ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని ఉండటంపై విపక్షాలు మండి పడుతున్నాయి. దీనిపై స్పందించిన జైశంకర్...రాజ్యాంగంలో ఇండియా తో పాటుగా భారత్ అని కూడా పేర్కొన్నట్టు చెప్పారు. "ఇండియా అంటే భారత్. మన దేశ రాజ్యాంగంలోనూ ఈ పేరు ఉంది. విపక్షాలకు నా విజ్ఞప్తి ఒక్కటే. దయచేసి మన రాజ్యాంగాన్ని పూర్తిగా చదవండి. భారత్ అనే పదానికి ఓ అర్థం ఉంది".

# లెక్కలు తప్పాయా కరెంట్.. ఆర్థిక సమస్యలు

ప్రణాళిక దారి తప్పినట్లుగా కనిపిస్తోంది. ఏపీలో పథకాలకు నిధులు ఆలస్యం కావడం.. వరుసగా కరెంట్ కోతలు విధించాల్సి వస్తూండటమే దీనికి కారణం. ఏపీలో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్‌కు తగ్గ అవసరాన్ని డిస్కంలు తీర్చలేకపోతున్నాయి. పరిశ్రమలకు అధికారికంగా పవర్ హాలీడే ప్రకటించారు. లోడ్ రిలీఫ్ పేరుతో గృహ అవసరాలకూ కోతలు విధిస్తున్నారు. లోడ్ రిలీఫ్ పేరుతో విధిస్తున్న అప్రకటిత కోతలతో ప్రజలు రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్న సందర్భాలు ఉన్నాయి. వర్షాలు లేకపోవడం వల్ల జల విద్యుత్ తగ్గిపోయింది. కానీ బొగ్గులు సరైన విధంగా అందబాటులో ఉంచుకుంటే.. కరెంట్ కొరత తలెత్తేది కాదు. తెలంగాణలో ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో బొగ్గు నిల్వలు అడుగంటాయి. నిబంధనల ప్రకారం 15 రోజులకు సరిపడ బొగ్గు అంటే ఉండాలి. కానీ రెండు, మూడు రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు కూడా అందుబాటులో లేవు. బహిరంగ మార్కెట్ లో కొనాలన్నా దొరకని పరిస్థితి. దేశవ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ పెరిగింది. దీంతో కోతలు అనివార్యమయ్యాయి. ప్రజాగ్రహాన్ని చూడాల్సి వస్తోంది.ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన తర్వాత ఆరోనెల ప్రారంభం నడుస్తోంది. కానీ డబ్బులు లేకపోవడంతో జీతాలు, పెన్షన్లు సమయానికి ఇవ్వలేకపోయారు. కాపునేస్తం పథకానికి బటన్ నొక్కడానికి ఏర్పాట్లు చేసినా నొక్కలేకపోయారు. దీనికి కారణం నిధుల సమస్యే. సంవత్సరంలో దాదాపుగా 11 నెలలు ప్రభుత్వం రిజర్వ్ బ్యాంక్ దగ్గర ఓడీలోనే ఉంటోంది. ఎలాగోలా అప్పులు తెచ్చుకుని గట్టెక్కుతోంది. ఈ అప్పుల సంగతి పక్కన పెట్టినా.. సమయానికి బటన్ నొక్కుతున్నా అని సీఎం జగన్ నమ్మకంగా చెప్పేవారు. అయితే ఇప్పుడు ఆ బటన్ టైమింగ్ మిస్సవుతోది. కొన్ని సార్లు బటన్లు నొక్కినా నగదు జమ కావడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. ఎన్నికలకు ముందు ఇలాంటి పరిస్థితి లబ్దిదారుల్లో అనుమానాలను కలిగిస్తాయి. ఇది ప్రభుత్వానికి ఇబ్బందికరమే అధికారంలో ఉండే ప్రతీ ప్రభుత్వానికి అధికార వ్యతిరేకత అన్న ఓ సమస్య ఉంటుంది. దాన్ని వీలైనంత వరకూ తగ్గించుకోవడానికి ప్రయత్నించాలి. ప్రభుత్వం సంక్షేమ పథకాల మీద ఎక్కువ దృష్టి పెట్టి అవే ఓట్లు తెచ్చి పెడుతుందని అనుకుంటున్నప్పుడు వాటి విషయంలో మరింత పకడ్బందీగా వ్యవహరించాల్సి ఉంటుంది. కానీ అపరిమిత అప్పులు.. ఆర్థిక నిర్వహణ కారణంగా.. ఆ పథాకల విషయంలోనూ ప్రజల్లో అనుమానాలు కలిగేలా చేసుకుంటున్నారు. అందుకే వైసీపీ ఎన్నికలకు సన్నద్ధత అంత పకడ్బందీగా లేదన్న అభిప్రాయం రాజకీయవర్గాల్లో ఎక్కువగా వినిపిస్తోంది. అయితే ఇంకా సమయం మించిపోలేదు. తమ సామర్థ్యాన్ని ప్రజలకు చూపించి.. వారి సమస్యలను దూరం చేయడానికి అవకాశం ఉంది. కానీ.. అది అంత సులువు కాదని భావించవచ్చు.

# మార్పు మీనుంచే రావాలి సుమా

పంపిస్తున్న. బీఆర్ఎస్ జాబితా చూసి 33శాతం ఇచ్చారా? లేదా? లెక్కించండి. మద్దతు కూడగట్టే ముందు మీ తండ్రితో ఈ విషయం చర్చ చేయాలని మనవని అన్నారు. మహిళా బిల్లుకు మద్దతు కోరుతూ మీరు రాసిన లేఖ అందింది. తెలంగాణలో మహిళలకు న్యాయం చేయకుండా ఈ పోరాటాన్ని జాతీయ వేదికపై ఎలా తీసుకువెళ్తారు ? మీ పార్టీ పుట్టిన దగ్గర నుంచి ఇప్పటి దాకా 5 శాతం కంటే ఎక్కువ సీట్లు కేటాయించలేదు. మంత్రి వర్గంలోనూ మహిళలకు ప్రాధాన్యత లేదు. సీఎం కూతురిగా మీ తండ్రిని ఏనాడూ ఈ అంశంపై ప్రశ్నించలేదు. మీ పార్టీలో, ప్రభుత్వంలో ప్రాధాన్యత ఇవ్వకుండా డిల్లీ వేదికగా ఉద్యమం చేయడం హాస్యాస్పదమని అన్నారు. మహిళా రిజర్వేషన్ పై ముందు మీ చిత్తశుద్ధి నిరూపించుకోవాలి. తెలంగాణ అసెంబ్లీలో ఎక్కువ మందికి ఈ ఎన్నికల్లో సీట్లు ఇవ్వండి. ఇదే మీ ఉద్యమానికి మొదటి అడుగు అవ్వాలి. ఇక్కడ తేల్చకుండా డిల్లీ వేదికగా ఉద్యమం చేయడం BRS ద్వంద వైఖరికి నిదర్శనం. మహిళా బిల్లుపై దేశ వ్యాప్త మద్దతు కూడగట్టే ముందు కవిత కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. 2004 నుంచి ఇప్పటి వరకు మహిళలకు మీరిచ్చిన సీట్లు ఎన్ని ? 2014లో మహిళలకు మీరిచ్చిన సీట్లు 6 అని గుర్తుకు లేదా ? 2018 లో మీరిచ్చిన సీట్లు 4 అని మీకు కనపడటం లేదా ? సీట్ల కేటాయింపు లో ఒక మహిళగా మీరు నోరు ఎందుకు ఎత్తలేదు ? 2014 లో మీకు ఒక ఎంపీ స్థానం,2019లో ఇద్దరికీ అవకాశం ఇదేనా మహిళలకు పెద్దపీట ? మీ మొదటి దఫా ప్రభుత్వంలో మహిళా మంత్రి ఎందుకు లేరు ? సుదీర్ఘకాలం పాటు ఎందుకు మహిళా కమిషన్ ను పెండింగ్ లో పెట్టారు ? మహిళా బిల్లుపై మీరు దీక్ష చేసిన తర్వాత ఇప్పుడు 7 సీట్లు కేటాయించడం ఏంటి? మహిళలకు ప్రాధాన్యత ఇవ్వని మీరు ఇతర పార్టీల చిత్తశుద్ధిని ఎలా ప్రశ్నిస్తారు? మీకు ఆ హక్కు ఎక్కడిది ? తెలంగాణలో మహిళలను దొక్కింది మీ ప్రభుత్వం కాదా ? మహిళలపై దాడులు చేసి కించపరిచింది మీ పార్టీ కాదా ? ఉన్నట్లుండి మహిళా రిజర్వేషన్లు అంటూ ముందటేసుకున్న మీ ఆంతర్యం ఏంటి? రాబోయే ఎన్నికల్లో మహిళల నుంచి వచ్చే వ్యతిరేకత దృష్ట్యా నష్ట నివారణ చర్యల్లో ఇది ఒక ఎత్తుగడనా ? కవితకు ఒక విషయం స్పష్టం చేస్తున్నా. ఒక మహిళగా తెలంగాణ అసెంబ్లీలో,పార్లమెంట్ లో హక్కుల కోసం జరిపే పోరాటంలో నా మద్దతు ఎప్పుడు ఉంటుంది. కానీ మహిళా రిజర్వేషన్ విషయంలో మీ రాజకీయ క్రీడలో నేను బాగం కాలేనని అన్నారు.

# పరకాలలో మంత్రి ఎర్రబెల్లి పర్యటన

**జయభేరి, వరంగల్ :**



వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గం సంగెం మండలం గుంటూరుపల్లి గ్రామంలో మంత్రి ఎర్రబెల్లి పర్యటించారు. ఎమ్మెల్యే ధర్మారెడ్డి, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య లతో కలిసి పర్యటనలో భాగంగా గ్రామంలో రూ.3 కోట్ల 10 లక్షలతో సిసి రోడ్లు, మహిళా భవనం, వైకుంఠధామం, డంపింగ్ యార్డ్, పల్లెప్రకృతి వనం, క్రీడా ప్రాంగణాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంతరి పంట నష్టపరిహారం చెక్కులను కూడా పంపిణీ చేసారు.

# జమిలి ఎన్నికలపై కేంద్ర ప్రభుత్వం ఓ నిర్ణయానికి వచ్చిందా?

**జయభేరి, న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6**




జమిలి ఎన్నికలపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చిందా? మూడు నాలుగు నెలల ముందే ఈ అంశంపై పని ప్రారంభించిందా? రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఉత్త నాటకమేనా? అంటే అవుననే సమాధానం వస్తున్నది. కొన్ని నెలలుగా బీజేపీ సీనియర్లతోపాటు కమిటీ అధ్యక్షుడు, మాజీ రాష్ట్రపతి కదలికలను గమనిస్తే దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించాలని మోదీ సర్కారు ఎప్పుడో నిర్ణయించుకొన్నదని అర్థమవుతుంది. ఏదో చట్టబద్ధంగా, పద్ధతి ప్రకారం వ్యవహరిస్తున్నామని ప్రజలకు చెప్పేందుకే కమిటీ పేరుతో నాటకం మొదలుపెట్టిందని తెలుస్తున్నది.

**మూడు నెలల ముందు నుంచే**

జమిలి ఎన్నికలపై వారం క్రితం కేంద్రం చర్చకు తెరలేపింది. కానీ, దీనిపై అన్నిరకాల వ్యూహాలు సిద్ధం చేసుకొన్న తర్వాతే లీకులు ఇచ్చిందని పలు మీడియా రిపోర్టులు, పలువురు రాజకీయ విశ్లేషకుల మాటలనుబట్టి అర్థమవుతున్నది. జమిలి ఎన్నికలపై కమిటీ వేయబోతున్నట్టు, ఆ కమిటీకి రామ్‌నాథ్ కోవింద్‌ను చైర్మన్‌గా నియమించబోతున్నట్టు ఆయనకు మూడు నెలల ముందే కేంద్రం సమాచారం ఇచ్చినట్టు తెలుస్తున్నది. అప్పటి నుంచి ఆయన పలు రాష్ట్రాల గవర్నర్లను కలువటం, ఆయనను పలువురు బీజేపీ, ఆరెస్సెస్ నేతలు కలిసిన విషయాన్ని జాతీయ మీడియా బయటపెట్టింది. అంటే కేంద్రం పక్కా ప్రణాళిక ప్రకారం అన్నీ సిద్ధం చేసుకొన్న తర్వాతే కమిటీ వేసిందని స్పష్టమవుతున్నది.

**పూర్వరంగం సిద్ధం చేసిన కోవింద్**

జమిలి ఎన్నికలపై వేసిన కమిటీ అధ్యక్షుడు రామ్‌నాథ్ కోవింద్.. ఈ అంశంపై ఇప్పటికే పూర్వరంగం సిద్ధం చేసినట్టు గత జూన్ నుంచి ఆయన కార్యకలాపాలను బట్టి తెలుస్తున్నది. జూన్ 9 నుంచి ఆయన పలు రాష్ట్రాల గవర్నర్లతో వరుసగా సమావేశమవుతూ వస్తున్నారు. ప్రస్తుతం అన్ని రాష్ట్రాల గవర్నర్లూ మోదీ సర్కారు నియమించినవారే. చాలా రాష్ట్రాల గవర్నర్లు కేంద్రానికి సామంతుల్లా వ్యవహరిస్తున్నారనే విమర్శలు కూడా ఎదుర్కొంటున్నారు. వీరిలో చాలామందిని కోవింద్ గత మూడు నెలల్లో కలువటం ఆసక్తి కలిగిస్తున్నది. ఆగస్టు 31న చివరగా బీజేపీ మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భాగవత్‌తో కోవింద్ సమావేశమయ్యారు. దీంతో బీజేపీ, ఆర్ఎస్ఎస్ జమిలి ఎన్నికలకు ఎప్పుడో ముహూర్తం ఖరారు చేశాయని, పరిస్థితులను పూర్తిగా బీజేపీకి అనుకూలంగా మార్చే పనిని రామ్‌నాథ్ కోవింద్‌కు అప్పగించాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. పూర్వరంగం మొత్తం సిద్ధమైన తర్వాతే కేంద్రం కమిటీ వేసిందని అనుమానిస్తున్నారు.

**బీజేపీ రాష్ట్రాల్లో ప్రభుత్వాల రద్దు?**

జమిలి ఎన్నికలపై వీలైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని రామ్‌నాథ్ కోవింద్ కమిటీకి కేంద్ర ప్రభుత్వం సూచించింది. అంటే.. మరో 15 రోజుల్లో నిర్వహించే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలలోపే ఈ కమిటీ నివేదిక ఇచ్చినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. అదే జరిగితే జమిలి ఎన్నికలకు అవసరమైన రాజ్యాంగ సవరణ బిల్లులను కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో పెట్టే అవకాశం ఉన్నది. ఆ వెంటనే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అసెంబ్లీలను రద్దుచేయవచ్చని భావిస్తున్నారు. అలా ప్రతిపక్షాలపై ఒత్తిడి తెచ్చి ఇతర రాష్ట్రాల్లో కూడా అసెంబ్లీను రద్దు చేయించే ఎత్తుగడ బీజేపీ వేస్తున్నదని విశ్లేషిస్తున్నారు. అందుకే రాష్ట్రాల గవర్నర్లతో రామ్‌నాథ్ కోవింద్ మూడు నెలలనుంచి వరుస భేటీలు నిర్వహించారని చెప్తున్నారు.

# ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తుంటే.. గాలికి తిరుగుతున్న మున్సిపల్ మంత్రి

**జయభేరి, హైదరాబాద్ సెప్టెంబర్ 6**



హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో వరదనీటి ఇబ్బందులు తొలగించేందుకు ఎలాంటి చర్యలూ తీసుకోలేదని, అనేకమంది మృత్యువాత పడుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకూ కేసిఆర్ కుటుంబ సభ్యులే ఎక్కువకాలం పురపాలక శాఖకు ప్రాతినిధ్యం వహించారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. కానీ నిన్న నాలుగేళ్ల మిథున్ రెడ్డి మ్యాన్ హోల్ లో పడి మరణించాడని, కొంతకాలం క్రితం మౌనిక అనే అమ్మాయి, 2021లో ఆనంద్ సాయి, మల్కాజిగిరిలో సుమేధ సంఘటనలు కూడా మనం ఇంకా మర్చిపోలేదని.... 80 ఏళ్ళ వృద్ధురాలు పాల కోసం వెళ్లి నీళ్ళపాలయ్యారని... ఇలా ఎన్నో సంఘటనలు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత చోటు చేసుకున్నాయని పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ప్రభాకర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. మ్యాన్ హోల్ మరణాలు, కుంగుతున్న నాళాలు, కూలుతున్న భవనాలు, కాలుతున్న కంపెనీలు, కొట్టుకుపోతున్న చెరువు కట్టలు, కుక్కలా స్వైర విహారం లాంటి ఘటనలు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నిత్యకృత్యమైపోయాయని ప్రభాకర్ ఎద్దేవా చేశారు. ఇన్ని జరుగుతున్నా పురపాలక శాఖ మంత్రి ఎక్కడున్నారని నిలదీశారు. ఈ ఘటనలన్నింటికీ తండ్రీ కొడుకులు కేసిఆర్‌కేటిఆర్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మిషన్ కాకతీయ గురించి గొప్పగా చెబుతారని, కానీ ఈ తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో సుందరీకరణ చేసిన.. పూడిక తీసిన, ఆనకట్టు పదిలం చేసిన... పిల్లకాలువలు తవ్వించిన పని నగరంలో ఒక్కటైనా చూపాలని సవాల్ చేశారు. మిషన్ కాకతీయ ఓ మిథ్యగా మారిందన్నారు. వానలు పడొద్దని మేయర్ దండం పెట్టుకుంటారని, జరిగిన ఘటనలన్నీ వానదేవుడి వల్లేనని నెపం ఆయనపై వేసే పనిలో మున్సిపల్ మంత్రి ఉంటారని వ్యాఖ్యానించారు. భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై ముందస్తు ప్రణాళిక, దూరదృష్టి లేదని, పైగా హైదరాబాద్ అభివృద్ధికి 67 వేల కోట్లు ఖర్చు పెట్టామని చెప్పుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షం పడితే పడవ లేనిదే బైట అడుగు పెట్టలేని దుస్థితి నెలకొందన్నారు. కేవలం కమీషన్లు, కాంట్రాక్టుల కోసమే పనులు చేస్తున్నారు కానీ ప్రజల అవసరాలకోసం నిర్దిష్ట చర్యలు చేపట్టిన దాఖలాలు లేవన్నారు.కుత్బుల్లాపూర్, మియాపూర్, బేగంపేట్ తదితర ప్రాంతాల్లో మునుగుతున్న కాలనీలే మళ్ళీ, మళ్ళీ మునుగుతున్నా ఎలాంటి చర్యలూ లేవని ప్రభాకర్ పేర్కొన్నారు. చెరువులు ఆక్రమిస్తున్నది, అక్రమ కట్టడాలు ప్రోత్సహిస్తున్నది...భారీ స్థాయిల్లో అనుమతులు సంపాదిస్తున్నది బిఆర్ఎస్ నేతలు, కార్పొరేటర్లు మాత్రమేనని ఆయన ఆరోపణలు చేశారు.రాష్ట్ర వార్షిక బడ్జెట్ లో అత్యధిక ఆదాయం సమకూరుస్తోన్న హైదరాబాద్ నగర అభివృద్ధిపై ఏమాత్రం దృష్టి పెట్టడంలేదని, కేవలం జేబులు నింపుకోవడానికే పరిమితమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనిలేని మంత్రిని (కేటిఆర్) ఎంత త్వరగా తొలగిస్తే అంత మంచిదన్నారు. మంత్రి తన బాధ్యతలు విస్మరించి, గాలికి తిరుగుతున్నారని.. వీరికి బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే ఉన్నాయని ప్రభాకర్ హెచ్చరించారు.

# గణేశ్ ఉత్సవాలకు భారీ బందోబస్తు

**జయభేరి, మేడ్చల్**



ఈ నెల 18వ తేదీన ప్రారంభం కానున్న గణేశ్ ఉత్సవాలకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై రాచకొండ పోలీస్ కమీషనర్ డిఎస్ చౌహాన్, రాచకొండ డీసీపీలు, అదనపు డీసీపీలు, ఎసిపిలు, అన్ని పోలీస్‌స్టేషన్ ల ఎస్ హెచ్ ఓ లతో ఈరోజు నెరెడ్ మెట్ లోని కమిషనర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో జరుపుకొనే అతి పెద్ద ఉత్సవాల్లో ఒకటైన గణేష్ వేడుకలను ప్రజలు శాంతియుతంగా, ఘనంగా జరుపుకోవాలన్నారు. గణేష్ నిమజ్జనం ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో, ఇన్ స్పెక్టర్లు ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఆయా ప్రాంతాల్లోని పౌరవిభాగాలతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతవరణంలో వేడుకలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రానున్న గణేష్ నవరాత్రోత్సవాల ఏర్పాట్ల నిర్వహణ, భద్రతకు సంబంధించిన రాచకొండ పోలీస్ అధికారులు జీహెచ్ఎంసీ, అగ్నిమాపక శాఖ, నీటి పారుదల శాఖ, వైద్య శాఖ, విద్యుత్, రవాణా తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిమజ్జనానికి వచ్చే వారితో మర్యాదగా ఉండాలని, శాంతి భద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సీపీ సూచించారు. ఇన్ స్పెక్టర్లు అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలన్నారు. డయల్ 100 కు వచ్చే కాల్స్ ను ప్రత్యేక శ్రద్ధతో పరిగణించాలన్నారు. సీసీటీవీల పై దృష్టి సారించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

# ల్యాండర్‌ను ఫోటో తీసిన నాసా ఆర్బిటార్



**జయభేరి, న్యూఢిల్లీ సెప్టెంబర్ 6**

అమెరికా స్పేస్ ఏజెన్సీ నాసాకు చెందిన లూనార్ రికన్నైసెన్స్' ఆర్బిటార్ ప్రస్తుతం చంద్రుడి చుట్టూ చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. ఆ శాటిలైట్‌కు.. చంద్రయాన్3కి చెందిన విక్రమ్ ల్యాండర్ చిక్కింది. విక్రమ్‌ను ఆ ఆర్బిటార్ ఫోటో తీసింది. ఆ ఫోటోలను నాసా తన సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ఆగస్టు 23వ తేదీన దక్షిణ ధృవానికి 600 కిలోమీటర్ల దూరంలో విక్రమ్ ల్యాండర్ దిగినట్లు నాసా పేర్కొన్నది. అయితే ఆగస్టు 27వ తేదీన నాసాకు చెందిన ఎల్ఆర్వో ఈ ఫోటోను తీసింది. ల్యాండింగ్ జరిగిన నాలుగు రోజుల తర్వాత ఆ ఫోటో తీశారు. విక్రమ్ ల్యాండర్‌ను 42 డిగ్రీల కోణంలో ఎల్ఆర్వో కెమెరా ఫోటో తీసినట్లు నాసా వెల్లడించింది. అయితే ఆ ల్యాండర్ నుంచి వెలుబడిన వాయువులు, అక్కడి నేలతో ఇంటరాక్ట్ కావడం వల్ల విక్రమ్ చుట్టూ ఆ బ్రైట్ వెలుతురు కనిపించినట్లు నాసా తెలిపింది.మేరీల్యాండ్లోని గ్రీన్బెల్ట్లో ఉన్న గోడార్డ్ స్పేస్ ఫ్లయిట్ సెంటర్ నుంచి ఎల్ఆర్వో కెమెరాలను నాసా మేనేజ్ చేస్తోంది. మరో వైపు ఇస్రో మంగళవారం చంద్రుడికి చెందిన 3డీ ఇమేజ్‌ను రిలీజ్ చేసింది.

# బీసీలకు 34 సీట్లు సాధ్యమేనా

నిలబెట్టొచ్చు. కాని, నాగార్జున సాగర్, మిర్యాలగూడ నుంచి జానారెడ్డి కుమారులు, హుజూర్‌నగర్, కోదాడ నుంచి ఉత్తమ్‌కుమార్ రెడ్డి దంపతులు, నల్లగొండలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి అప్లై చేసుకున్నారు. సూర్యాపేటలో రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, పటేల్ రమేష్‌రెడ్డిలో ఎవరికో ఒకరికి ఇవ్వాలి. మరి ఇక్కడ బీసీలకు స్థానం ఏది? కోమటిరెడ్డి వెంకటరెడ్డి బీసీల కోసం తన సీటు వదులుకోడానికి సిద్ధం అన్నారు. ఇక్కడ కొత్తగూడెం, పాలేరు, ఖమ్మం.. ఈ మూడు అసెంబ్లీ స్థానాలు మాత్రమే జనరల్. ఇందులో పాలేరు, ఖమ్మం స్థానాలను పొంగులేటి లేదా తుమ్మలకు సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. మిగిలింది కొత్తగూడెం మాత్రమే. అక్కడ సీపీఐకి ఛాన్స్ ఇస్తామంటున్నారు. ఈ లెక్కన ఖమ్మం పార్లమెంట్ సెగ్మెంట్‌లోనూ ఒక్క బీసీకి కూడా అసెంబ్లీ టికెట్ ఇచ్చే పరిస్థితి లేదు. జనగామలో పొన్నాల లక్ష్మయ్యకు పోటీగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి టికెట్ అడుగుతున్నారు. ఇవే ఈక్వేషన్స్ తెలంగాణలోని మిగిలిన పార్లమెంట్ సెగ్మెంట్లలో ఉన్నాయి. అలాంటప్పుడు 34 సీట్లు బీసీలకు ఎలా ఇస్తారు. సరే.. మిగిలిన దగ్గర సర్దుబాటు చేయాలనుకున్నా గానీ ప్రత్యర్థులకు పోటీనిచ్చేంత స్థాయిలో బీసీ లీడర్లు ఉన్నారా అన్నది కూడా చూడాలిగా. బీసీలకు ఎక్కువ సీట్లు ఇవ్వాలనుకున్నా కాంగ్రెస్ పార్టీ ఇవ్వలేకపోతోంది. ఈ సమస్య ఒక్క కాంగ్రెస్ పార్టీకే కాదు.. అన్ని పార్టీలదీ ఇదే సమస్య. జిల్లాల వారీగా చూసినా సరే.. బీసీలకు టికెట్ ఇవ్వలేని పొజిషన్‌లో ఉంది కాంగ్రెస్ పార్టీ. ములుగు జిల్లాలో ఒకే ఒక్క అసెంబ్లీ నియోజకవర్గం ఉంది. అది కూడా ఎస్టీలకు రిజర్వ్‌డ్. బీసీలు పోటీ చేసే ఛాన్స్ లేదు. భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి సెగ్మెంట్ జనరల్ అయినా.. ఇక్కడ మూడు ప్రధాన పార్టీలు కూడా అగ్రవర్ణాలకే టికెట్ ఇవ్వడానికి రెడీ అయ్యాయి. జోగులాంబ గద్వాల జిల్లాలో అలంపూర్, గద్వాల అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఇందులో అలంపూర్ ఎస్సీ రిజర్‌వ్‌డ్. గద్వాల పరిధిలో బీసీ ఓటర్లే ఎక్కువ మంది ఉన్నా.. ఇక్కడ అగ్రవర్ణాలకే టికెట్‌ను ఇస్తూ వస్తోంది కాంగ్రెస్ పార్టీ. ఇలా ఏ పార్లమెంట్ సెగ్మెంట్ తీసుకున్నా, జిల్లాల వారీగా చూసినా.. బీసీలకు ప్రతిపాదించిన 34 అసెంబ్లీ సీట్లు ఇచ్చే పరిస్థితి అయితే లేదు.



# అనుమానస్పద ఆత్మహత్యలు

**జయభేరి, నల్గొండ,సెప్టెంబర్ 6**

వారిద్దరూ మంచి స్నేహితులు.. డిగ్రీ చదువుతున్నారు. హాస్టల్ లో ఉంటూ.. రోజూ కళాశాలకు వెళ్లి వస్తుంటారు.. ఏమైందో ఏమో తెలియదుగానీ.. ఇద్దరూ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ షాకింగ్ ఘటన తెలంగాణలోని నల్గొండ జిల్లాలో చోటుచేసుకుంది. నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని నక్కలపల్లికి చెందిన శివాని, అమ్మనబోలుకి చెందిన మనీష ఇంటర్మీడియట్ నుంచి స్నేహితులు.. వారు నల్లగొండ పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో గల ఎస్సీ హాస్టల్‌లో ఉంటూ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బీఎస్సీ సెకండ్ ఈయర్ చదువుతున్నారు. సెలవుల్లో ఇంటికి వచ్చిన ఇద్దరూ.. మంగళవారం తిరిగి నల్లగొండకు వచ్చారు.. ఆ తర్వాత ఎన్జీ కళాశాల వెనుక ఉన్న రాజీవ్ పార్కులోకి ఇద్దరూ వెళ్లి గడ్డి మందు తాగారు. అనంతరం పార్కు గేట్ వద్దకు వచ్చి బిగ్గరగా ఏడవడం మొదలుపెట్టారు. దీంతో చుట్టుపక్కల వారు వచ్చి ఏం జరిగిందని ఆరా తీశారు.. ఇద్దరూ కూడా గడ్డి మందు తాగామంటూ చెప్పారు. వారు చెప్పింది విని.. వారంతా షాకయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు స్థానికులు..సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అనంతరం పోలీసులు విద్యార్థినులను నల్లగొండ జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు.. వైద్యులు వెంటనే చికిత్స మొదలు పెట్టారు. అయితే ఇద్దరు విద్యార్థినులు కూడా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం పరిస్థితి విషమించి చనిపోయారు. ముందుగా పేరెంట్స్‌ను ఆరా తీయగా.. శివాని, మనీషాలు ఎగ్జామ్ ఉందని నల్లగొండకు వెళ్లారని శివానీ తండ్రి చెప్పారు. అయితే ఏం జరిగిందో మాకు తెలియదని.. ఇద్దరూ గడ్డి మందు తాగారని పోలీసులు ఫోన్ చేయడంతోనే మేము ఆసుపత్రికి వచ్చామని శివాని తండ్రి రోదించారు. ఈ ఘటన సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.. అయితే వీరి మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో శివాని, మనీష ఆత్మహత్యకు గల కారణాలపై అన్వేషిస్తున్నారు. విద్యార్థినులు పురుగుల మందు తాగానికి గల కారణం ఏమిటీ..? వారిని ఎవరైనా బెదిరించారా..? లేక ఏదైనా జరిగిందా..? అనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.



# ఉస్మాన్ సాగర్.. హిమాయత్ సాగర్ గేట్ల ఎత్తివేత

**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 6**

హైదరాబాద్ శివార్లలో ఉన్న జంట జలాశయాలు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడంతో మూసీ నదికి వరద ప్రవాహం పెరిగింది. దీంతో పురానాపూల్ వద్ద మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. పురానాపూల్ నుంచి లంగర్‌హౌజ్ వెళ్లే వంద ఫీట్ల రోడ్డుపైకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. మూసీ వరద ఉధృతితో వంద ఫీట్ల రోడ్డుపై అధికారులు రాకపోకలు నిలిపివేశారు. ఆ రహదారి వైపునకు వాహనాలకు అనుమతించడం లేదు. మూసీ పరివాహ ప్రాంత ప్రజలను కూడా అధికారులు అప్రమత్తం చేశారు. హిమాయత్ సాగర్‌కు 4 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా, 6 గేట్లు ఎత్తారు. మూసీలోకి 4,120 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. హిమాయత్ సాగర్ ప్రస్తుత, పూర్తి నీటిమట్టం 1763.50 అడుగులుగా ఉంది.ఉస్మాన్ సాగర్ జలాశయం ఇన్‌ఫ్లో 2,200 క్యూసెక్కులుగా ఉంది. ఉస్మాన్ సాగర్ ప్రస్తుత నీటిమట్టం 1789.90 అడుగులు కాగా, పూర్తిస్థాయి నీటిమట్టం 1790 అడుగులుగా ఉంది. ఈ జలాశయం 6 గేట్లు ఎత్తి మూసీలోకి 2,028 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.



# ఎత్తైన పర్వతంపై మువ్వెన్నెల జెండా

**జయభేరి, విశాఖపట్టణం, సెప్టెంబర్ 6**

ఏపీలో ఎత్తైన పర్వతం పై మువ్వన్నెల జెండా ఎగురవేశారు ఆ ఆర్మీ జవాన్లు. సీతమ్మ పర్వతాన్ని అధిరోహించి జైహింద్ అంటూ నిన్నదించ్చారు. హర్ శిఖర్ తిరంగాలో భాగంగా ఇప్పటికే 22 చోట్ల వివిధ రాష్ట్రాల్లో పర్వతాలపై జాతీయ జెండాను ఎగురవేశారు. అల్లూరి ఏజెన్సీకి వచ్చిన ఆ బృందానికి గిరిజనులు సాదర స్వాగతం పలికి.. వారితో ఆడి పాడారు. ఇక వివరాల్లోకి వెళ్తే.. అల్లూరి ఏజెన్సీ, హుకుంపేట మండలం తీగల వలస పంచాయతీలో ఎత్తైన కొండ సీతమ్మ కొండ. ఇది ఏపీలోనే అత్యంత ఎత్తైన పర్వతం. సముద్రమట్టానికి 5511 మీటర్ల ఎత్తు వరకు ఉంది ఈ కొండ.ఏపీలో ఎత్తైన పర్వతం పై మువ్వన్నెల జెండా ఎగురవేశారు ఆ ఆర్మీ జవాన్లు. సీతమ్మ పర్వతాన్ని అధిరోహించి జైహింద్ అంటూ నిన్నదించ్చారు. హర్ శిఖర్ తిరంగాలో భాగంగా ఇప్పటికే 22 చోట్ల వివిధ రాష్ట్రాల్లో పర్వతాలపై జాతీయ జెండాను ఎగురవేశారు. అల్లూరి ఏజెన్సీకి వచ్చిన ఆ బృందానికి గిరిజనులు సాదర స్వాగతం పలికి.. వారితో ఆడి పాడారు. ఇక వివరాల్లోకి వెళ్తే.. అల్లూరి ఏజెన్సీ, హుకుంపేట మండలం తీగల వలస పంచాయతీలో ఎత్తైన కొండ సీతమ్మ కొండ. ఇది ఏపీలోనే అత్యంత ఎత్తైన పర్వతం. ఈ పర్వతం ఎత్తు 5,545 అడుగులు . అయితే ఈ కొండను అధిరోహించి మువ్వనాలు జెండా ఎగరవేసేందుకు సిద్ధమైంది ఆర్మీ బృందం. హర్ శిఖర్ తిరంగా పేరుతో దేశవ్యాప్తంగా ఆ బృందం పర్యటిస్తోంది.పదిహేను మంది సభ్యుల బృందం.. ఇప్పటికే 22 రాష్ట్రాల్లో.. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ అండ్ అడ్వెంచర్ స్పోర్ట్స్ (నిమాస్) డైరెక్టర్ కల్నల్ రణ్వీర్ సింగ్ ఆధ్వర్యంలో 15 మంది ఆర్మీ సభ్యులు బృందం.. దేశవ్యాప్తంగా పర్యటిస్తోంది. దేశంలోనే వివిధ రాష్ట్రాల్లో ఉన్న ఎత్తైన పర్వతాలను ఎంచుకొని వాటిపై.. మువ్వన్నెల పతాకాన్ని ఎగురవిస్తున్నారు ఈ బృందం. ఇప్పటికే 22 రాష్ట్రాల్లో విజయవంతంగా ఇతని పర్వతాలను అధిరోహించారు. ఇక ఆంధ్రప్రదేశ్ లోని.. ఎత్తైన పర్వతమైన సీతమ్మ కొండ గురించి తెలుసుకొని అక్కడకు చేరుకున్నారు. గంటన్నర వ్యవధిలో.. ఐదు వేల మీటర్ల ఎత్తులో ఉన్న సీతమ్మ కొండ శిఖరాన్ని తాకి.. అక్కడ జాతీయ జెండా రెవరపలాడించారు. హర్ శిఖర్ తిరంగా అంటూ నినందించారు. ఎటువంటి కార్యక్రమాలతో జాతీయ ఐక్యత, జాతీయ భావాలు పెరుగుతాయని.. కేంద్ర ప్రభుత్వ అనుమతితో ఇప్పటికే 22 రాష్ట్రాల్లో ఎత్తయిన పర్వతాలపై జెండాను ఎగురవేశామని. వచ్చే నెల 15లోగా మరో ఆరు రాష్ట్రాల్లో హర్ శిఖర్ తిరంగా ను పూర్తి చేస్తామని అంటున్నారు కల్నల్ రణవీర్ సింగ్. సాంప్రదాయ బద్ధంగా గిరిజనుల స్వాగతం.. అంతకుముందు.. హుకుంపేట మండలంలో ఓలుబెడ్డ స్థానికులు ఆర్మీ బృందానికి స్థానిక గిరిజనులు సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. అనుకోని అతిధులు తమ గ్రామానికి రావడంతో.. స్థానిక అడవి బిడ్డలు ఉబ్బి తబ్బయ్యారు. సాదరంగా ఆహ్వానం పలికి.. సరదాగా ప్రకృతి అందాలు చూపించి.. టూర్ సక్సెస్ చేయడంలో ప్రధాన పాత్ర పోషించారు. అందుకే వారి ఆదరాభిమానాలు, ఆప్యాయతకు ఆ సాహస ఆర్మీ బృందం సహృదయంతో కృతజ్ఞతలు తెలిపింది. అయితే ఈ ఆర్మీ బృందం దేశవ్యాప్తంగా పర్యటించి ఇలా పర్వతాల పై జాతీయ జెండా ఎగరవేయడం చాలా గొప్ప విషయమని స్థానికులు చెబుతున్నారు.

# వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లలో ఏపీ టాప్

**జయభేరి, తిరుపతి, సెప్టెంబర్ 6**

వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. 2022- 23 ఆర్థిక సంవత్సరంలో దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వనన్ని అత్యధిక వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసింది. 20 సూత్రాల అమలు కార్యక్రమం 2022- 23 ఆర్థిక సంవత్సరం ఫలితాల నివేదికను కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసింది. 2022- 23 ఆర్థిక సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 24,852 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలన్నది లక్ష్యం కాగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రికార్డు స్థాయిలో 1,24,311 కనెక్షన్లను రైతులకు మంజూరు చేసింది. ఒక్క దరఖాస్తు కూడా పెండింగులో లేకుండా దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికీ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రికార్డు సృష్టించింది. లక్ష పైగా వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేసిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కావడం విశేషం. దేశవ్యాప్తంగా 4,54,081 వ్యవసాయ పంపు సెట్లను విద్యుదీకరించాలని లక్ష్యం కాగా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రాపాలిత ప్రాంతాలు 7,35,338 కనెక్షన్లు జారీ చేశాయి. ఇందులో 1,24,311 కనెక్షన్లు ఆంధ్రప్రదేశ్‌లోనే మంజూరు కావడం గమనార్హం.44,770 వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని లక్ష్యం కాగా 99,137 కనెక్షన్లు విడుదల చేసి రాజస్థాన్ రాష్ట్రం దేశంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. 25148కు గాను 89,183 వ్యవసాయ పంపు సెట్లకు కనెక్షన్లు మంజూరు చేసి తెలంగాణ రాష్ట్రం దేశంలో తృతీయ స్థానంలో నిలిచింది. 1,50,000 కనెక్షన్లు మంజూరు చేయాలని పంజాబ్ రాష్ట్రం లక్ష్యం కాగా ఆ రాష్ట్ర ప్రభుత్వం కేవలం 524 కనెక్షన్లు మాత్రమే మంజూరు చేసి 'జీరో' శాతం లక్ష్య సాధనలో ఉన్నట్లు కేంద ప్రభుత్వం పేర్కొంది. కేవలం 45 కనెక్షన్లు మాత్రమే మంజూరు చేసి సంఖ్యాపరంగా పాండిచ్చేరి చిట్ట చివరి స్థానంలో ఉంది. వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ కనెక్షన్ల కోసం వచ్చిన దరఖాస్తులను పెండింగులో పెడితే రైతులు ఇబ్బంది పడతారనే ఉద్దేశంతో ప్రభుత్వం పెండింగు దరఖాస్తులన్నింటినీ క్లియర్ చేయాలని ఆదేశించిందని ఆయన అన్నారు. దీంతో మౌలిక వసతులు కల్పించి మొత్తం 1,24,311 వ్యవసాయ పంపు సెట్లకు గత ఆర్థిక సంవత్సరం విద్యుత్ కనెక్షన్లు జారీ చేసినట్లు తెలిపారు.. పెండింగు క్లియర్ చేసినందున ప్రస్తుతం దరఖాస్తు చేసిన వెంటనే విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయం అమలు చేస్తున్నామని వెల్లడించారు.

# మట్టి ప్రతిమలు.. పర్యావరణ హితం





**జయభేరి, మేడిపల్లి :**

పూజల్లో ప్రథమ పూజ అందుకునే అధినాయకుడు గణనాథుడు. వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రతి యేటా జరుపుకొంటున్నాం. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు గణనాథుడి ఉత్సవాల్లో పాల్గొనేందుకు ఆసక్తి చూపుతారు. రంగులు, రసాయనాలతో తయారు చేసిన వినాయక ప్రతిమలను నీటిలో నిమజ్జనం చేయడంతో జల కాలుష్యం ఏర్పడుతుంది, దీంతో పర్యావరణ పరిరక్షణకు ముప్పు వాటిల్లుతుంది. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మట్టి వినాయకులను నెలకొల్పేలా ప్రోత్సహించేందుకు శ్రీకారం చుట్టింది. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పర్యావరణానికి హానిచేసే "ప్లాస్టర్ అఫ్ పారీస్"కు ప్రత్యామ్నాయంగా మట్టి విగ్రహాలను ప్రోత్సాహించడంతో పాటు సామూహిక వినాయక మండపాల ఏర్పాటును గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పీర్జాదిగూడ నగరపాలక సంస్థ మేయర్ జక్క వెంకట్ రెడ్డి స్వయంగా సందర్శించి నిర్వాహకులకు పాలక మండలి తరపున రూ. 5000/ (ఐదు వేల రూపాయలు) నగదు ప్రోత్సాహకం అందించడం జరుగుతుంది. ఈ సంవత్సరం పీర్జాదిగూడ చెరువులో గణపతి విగ్రహాల నిమర్జనం కొరకు ప్రత్యేక ఏర్పాటు చేయడం జరుగుతుంది. కావున నగర ప్రజలు ప్లాస్టిక్ రహిత పీర్జాదిగూడ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కాగలరని కోరడమైనది.

# శ్రీ కృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు

**జయభేరి :**

**చేత వెన్న ముద్ద చెంగల్వ పూదండ..**
**బంగారు మెలతాడు పట్టు దట్టి ...**
**సందిట తాయెత్తులు సరి మువ్వ గజ్జెలు..**
**చిన్ని కృష్ణా నిన్ను చేరి కొలుతుము...**



హిందూ సంప్రదాయంలో కృష్ణుని ప్రత్యేకతే వేరు. తల్లులకు బాలకృష్ణునిగా, చిన్నవారికి చిలిపి కృష్ణునిగా, స్త్రీలకు గోపికా వల్లభునిగా, పెద్దలకు గీతాకారునిగా... ఇలా ప్రతి ఒక్కరి మదిలో ఏదో ఒక రూపాన కొలువై ఉంటాడు. అందుకే కృష్ణుని జన్మదినం అంటే, మన ఇంట్లో మనిషి పుట్టినరోజు అన్నంత ఘనంగా నిర్వహించుకుంటాం.

శ్రావణబహుళ అష్టమి రోజున, రోహిణి నక్షత్రంలో కృష్ణుడు జన్మించాడు. ఈ కృష్ణాష్టమి రోజు ఉదయాన్నే నిద్రలేచి అభ్యంగన స్నానం చేయాలి. గుమ్మానికి తోరణాలు, గడపకు పసుపుకుంకుమలు, పూజగదిలో ముగ్గులు అద్ది పూజకు సిద్ధం కావాలి. ఆ బాలకృష్ణుని ఇంటికి ఆహ్వానిస్తూ, ఇంటి బయట నుంచి లోపలివరకు కృష్ణుని పాదాలను ముగ్గుతో వేయాలి. ఇతర పూజలకు భిన్నంగా కృష్ణాష్టమి పూజను మధ్యాహ్నం 12 గంటలకు ఆరంభించడం ఆనవాయితీ. వీలైతే ఆ సమయానికే పూజ సాగేలా చూసకోవాలి. కృష్ణునికి తులసి అంటే చాలా ఇష్టం. అందుకని పూజలో ఆచమనం చేసే నీటిలో తులసి ఆకులు వేసుకుంటే మంచిదని చెబుతారు. ఆయన ప్రతిమను కూడా తులసిమాలతో అలంకరించమని సూచిస్తారు. కృష్ణునికి పొన్నచెట్టుతోనూ అనుబంధం ఉంది. వీలైతే ఆ పొన్న పూలతో ఆయనను పూజిస్తే మంచిది. ఆయనకు ఇష్టమైన తెలుపు లేదా పసుపు రంగు పూలతో పూజించినా శుభమే! కృష్ణాష్టకమ్, కృష్ణ అష్టోత్తరం వంటి స్తోత్రాలను చదువుతూ, పరిమళభరితమైన పుష్పాలతో ఆయనను అర్చించాలి. కృష్ణాష్టమి రోజున ఉపవాసం, జాగరణ చేసే ఆచారం ఉంది. కాబట్టి కృష్ణునికి కూడా సాత్వికమైన ఆహారాన్నే నివేదిస్తారు. వడపప్పు, పానకం, పళ్లు వంటి నివేదనలు సాధారణం. వీటితో పాటు ఆయనకు ఇష్టమైన పాలు, వెన్న, మీగడను కూడా ప్రసాదంగా సమర్పించవచ్చు. మరికొందరు... బాలింతలకు పెట్టే మినపపిండి, పంచదార కలిపి పెడతారు. కృష్ణుడు అప్పుడే జన్మించాడు కాబట్టి, ఆయన తల్లిని బాలింతరాలుగా భావిస్తూ ఈ ఆచారం మొదలై ఉండవచ్చు. చలికాలానికి శరీరాన్ని సిద్ధం చేయడం కూడా ఈ ప్రసాదం వెనుక పరమార్థంగా కనిపిస్తుంది. కృష్ణాష్టమి రోజు పూజతో పాటుగా ఆయన స్మరణ కూడా ముఖ్యమే! ఆ గోపాలుని వైభవాన్ని తెలియచేసే భాగవతం, భగవద్గీతలను ఈ రోజు ఎంతో కొంత పఠించాలి. అలా కృష్ణుని తలుస్తూ, కొలుస్తూ, భజిస్తూ కృష్ణాష్టమి రాత్రిని గడపాలి. కృష్ణుడు అర్ధరాత్రి జన్మించాడు కాబట్టి, కొందరు రాత్రివేళ్లే కృష్ణపూజ చేస్తారు. అలా కృష్ణుని పూజించాలనుకునే ప్రదేశంలో బియ్యం పోసి...దాని మీద ఒక కుండని పెడతారు. ఆ కుండ మీద కృష్ణుని ప్రతిమను ఉంచి, పూజని నిర్వహిస్తారు. అర్ధరాత్రి వేళ శంఖంలో నీటిని తీసుకుని చంద్రునికి, కృష్ణునికి అర్ఘ్యమిస్తారు. మర్నాడు ఉదయాన్నే దగ్గరలోని వైష్ణవాలయాన్ని దర్శించి ఉపవాసాన్ని విరమిస్తారు. ఇక కృష్ణాష్టమి రోజు రాత్రి జరిగే ఉట్టి కార్యక్రమం గురించి తెలిసిందే. బాలకృష్ణుని చిలిపి చేష్టలను తల్చుకుంటూ... పాలు,



పెరుగు, వెన్న, అటుకులు, పళ్లులాంటి పదార్థాలు ఉంచిన ఈ ఉట్టిని కొడతారు. మరికొందరు హోళీ తరహాలో గులాల్ చల్లుకుంటూ తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తారు. ఇంకొందరు చిన్న బాలకృష్ణుని ప్రతిమను మనసారా అలంకరించిచి, ఊయలలో ఉంచి రాత్రంతా ఆయన కోసం కీర్తనలు, భజనలు పాడుతూ ఉంటారు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం ఆ శ్రీ కృష్ణ భగవానుడు' భువిపై అవతరించిన సందర్భంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను అందరూ కృష్ణ తత్వం ఉట్టిపడేలా జరుపుకోవాలని, ఆ జగద్గురువు అనుగ్రహం సదా మీ అందరికీ ఉండాలని ప్రార్థిస్తూ.. శ్రీ కృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు.

**- ఆలేటి రమేశ్**
**ప్రజా సంబంధాల అధికారి, 9948798982**

# ఇంటింటికి తెలుగుదేశం.. మీ మాట-నా బాట

**జయభేరి, బాపట్ల :**

బాపట్ల నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తెలుగు దేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం, మీ మాట నా బాట కార్యక్రమం లో భాగంగా నేడు బాపట్ల పట్టణం లోని 1వ వార్డ్ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ విధానాలను వివరిస్తూ మహిళలకు ప్రాధాన్యతను ఇస్తూ వారికి చీర, నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, తన గురుంచి తెలియజేసే కరపత్రాన్ని అందజేసి ఆశీర్వదించమని కోరారు. ప్రజా వేదిక నిర్వహించి వార్డ్ పెద్దలు, ప్రజల ద్వారా ఆ వార్డులో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుని, తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ మెనిఫెస్టో కరపత్రాలు అందించి పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే పథకాల గురించి వివరించి, వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసుకుని బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ బాండ్ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన నరేంద్ర వర్మ మాట్లాడుతూ--- బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ గా రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తున్న నేను మీ ఆశీస్సులు కోరుతూ ఇలా మీ ముందుకు రావడం చాలా సంతోషంగా ఉంది. మిమ్మల్ని నా తోబుట్టువుగా భావించి ఇలా పసుపు కుంకుమ ఇచ్చి మీ ఆశీస్సులు కోసం వచ్చాను.. నన్ను ఆశీర్వదించి ఆదరిస్తారని ఆశిస్తున్నాను. గత పదేళ్ల లో పెరిగిన బాపట్ల జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఈ ఎమ్మెల్యే విఫలం అయ్యారు. పేరుకే జిల్లా కేంద్రం కానీ అందుకు తగ్గట్టుగా అభివృద్ధి మాత్రం లేదు. బాపట్ల పట్టణంలో పారిశుధ్యం లేక మురుగునీటి కాలువలు అస్తవ్యస్తంగా తయారయ్యి దోమల బెడద తో, అంటువ్యాధులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తగినంత మంచినీటి సరఫరా లేక ప్రజలు డబ్బులు పెట్టీ మంచినీరు కొనుక్కొని త్రాగే పరిస్థితి నెలకొంది. రోడ్లు మరమ్మతులు పేరుతో కోట్ల రూపాయల కాంట్రాక్టు లు పొంది వైసీపీ నాయకులు నాసిరకంగా పనులు చేస్తున్నారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం కొరవడి పట్టణంలో పనులు మందకొడిగా సాగుతూ ప్రజల జనజీవనం అస్తవ్యస్తం చేస్తున్నారు.



తెలుగుదేశం ప్రభుత్వం లో మహిళల ఆర్థికాభివృద్ధి కొరకు అనేక సంక్షేమ పథకాలు, డ్వాక్రా రుణాలు అమలు చేశారు. రేపు తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాత మహిళా శక్తి తో మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన పత్రాలలో కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వారి కుటుంబాలకు అందే సంక్షేమ లబ్ది వివరాలను తెలియజేసారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బాపట్ల పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దే బాధ్యత తనదని నరేంద్ర వర్మ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాత జయప్రకాష్ నారాయణ్, పట్టణ పార్టీ అధ్యక్షులు గొలపాల శ్రీనివాసరావు, వార్డ్ ప్రెసిడెంట్ సోముల ప్రసాద్, నాయకులు కావూరి శ్రీనివాసరెడ్డి, ఆసోది వెంకటప్ప రెడ్డి, కావూరి చిన శ్రీనివాసరెడ్డి, కావూరి పేద శ్రీనివాసరెడ్డి, ఆసోది శ్రీనివాసరెడ్డి, అక్కల మోహన్ రెడ్డి, తానికొండ దయబాబు, బొడ్డు గోవింద్, సురగాని శేఖర్, ఫరీద్ మస్తాన్, మందపాటి ఆంద్రేయ్య, యలమంద, తాత చినబాబు, పరిశా రమేష్ గౌడ్, కుట్టుబోయిన రమేష్, మస్తాన్ వలి, దారా అశోక్, తాహిర్, సోమయ్య మహిళా నాయకులు పల్లం సరోజిని, హైమవతి, రాణి, రుక్మిణి, నవనితం, రమాదేవి, రజనీ, తదితరులు పాల్గొన్నారు.



# డయాలసిస్ సెంటర్ నీ ప్రారంభించిన బిఆర్ఎస్

**జయభేరి, కాప్రా :**

చర్లపల్లి డివిజన్ లో వున్న సన్ సిడ్ హాస్పిటల్ లో డయాలసిస్ సెంటర్ నీ ప్రారంభించిన ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ--- డయాలసిస్ సెంటర్ నీ ప్రజలు వినియోగించుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ యాజమాన్యం ఎండీ అన్వేష్,హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బిఎల్ఆర్ కి మద్దతు ప్రకటించిన చర్లపల్లి కార్పొరేటర్

**జయభేరి, కాప్రా :**

ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి తమ పూర్తి మద్దతు ఉంటుందని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. బుధవారం చర్లపల్లి లోని తన నివాసంలో ఏర్పాటు చేసినా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ--- బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం మేరకు పార్టీ ప్రకటించిన ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీ గెలిపిస్తామని వారు తెలిపారు. గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా కలసికట్టుగా పనిచేస్తాం అని అన్నారు. అనంతరం ఉప్పల్ నియోజవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ని ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి తో తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన రామంతపూర్ డివిజన్ కు చెందిన వెంకట్ రెడ్డి.**
**- జయభేరి, ఉప్పల్**



# యువతి వివాహానికి బిఎల్ఆర్ ఆర్థిక సహాయం

**జయభేరి, కాప్రా :**

AS రావు నగర్ డివిజన్ కి చెందినా నర్సింహా స్వరూప కుమార్తె స్వాతి వివాహానికి ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం ట్రస్ట్ సభ్యుడు లితున్ కుమార్ అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ--- బండారి లక్ష్మారెడ్డి అనునిత్యము ప్రజల్లో వుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మనెమ్మ, వంగ మనోహర్, అజిత్ బాబు, సతీశ్ నాయుదు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఫోన్లు వాడకంపై నిషేధం విధించిన చైనా

**బీజింగ్, సెప్టెంబర్ 6**

కేంద్ర ప్రభుత్వ కార్యాయాల్లో యాపిల్ ఐఫోన్లు, ఇతర విదేశీ బ్రాండ్ డివైజ్‌ల వాడకంపై చైనా నిషేధం విధించింది. ఈ డివైజ్‌లను కార్యాలయాల్లో వాడకూడదని, వాటిని కార్యాలయాలకు తీసుకురావద్దని ఉద్యోగులను ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వ కార్యాలయాల్లో ఐఫోన్ల వాడకాన్ని నిషేధిస్తూ ఉద్యోగులకు పంపిన ఉత్తర్వుల్లో ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.ఐఫోన్ 15 లాంచ్ ఈవెంట్ మరికొద్ది వారాల్లో జరగనుండగా చైనా ప్రభుత్వ కార్యాలయాల్లో ఐఫోన్ల వాడకంపై నిషేధం విధించడం గమనార్హం. చైనా అమెరికా మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న క్రమంలో చైనాలో పనిచేస్తున్న విదేశీ కంపెనీల్లోనూ ఈ పరిణామం గుబులు రేపుతోంది. యాపిల్‌తో పాటు నిషేధించిన ఇతర బ్రాండ్ల ఏంటనేది వెల్లడికాలేదని వాల్‌స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. ప్రభుత్వ కార్యాలయాల్లో ఐఫోన్ల నిషేధంపై యాపిల్‌తో పాటు చైనా స్టేట్ కౌన్సిల్ ఇన్ఫర్మేషన్ ఆఫీస్ ఇప్పటివరకూ స్పందించలేదు. డేటా భద్రతపై ఇటీవల పలు చర్యలు చేపడుతున్న చైనా కంపెనీలకు నూతన నిబంధనలు, ప్రమాణాలను నిర్దేశిస్తోంది. అమెరికన్ టెక్ దిగ్గజాలకు చెక్ పెట్టేందుకు దేశీయ కంపెనీలను టెక్నాలజీలో స్వయం సమృద్ధి సాధించేలా ప్రోత్సహిస్తోంది.

జయభేరి
సినిమా



## రూల్స్ రంజన్ ట్రైలర్..

కిరణ్ అబ్బవరం, నేహా శెట్టి జంటగా రత్నం కృష్ణ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'రూల్స్ రంజన్'. సుప్రసిద్ధ నిర్మాత ఏ.ఎం. రత్నం సమర్పణలో స్టార్ లైట్ ఎంటర్టైన్మెంట్ పతాకంపై దివ్యాంగ్ లవానియా, మురళి కృష్ణ వేమూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రింకు కుక్రెజ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అమ్రిష్ గణేష్ సంగీతం అందిస్తున్నారు. అతి కొద్ది కాలంలోనే యువతకి ఎంతగానో చేరువైన నాయకానాయికలు కిరణ్ అబ్బవరం, నేహా శెట్టి కలయికలో వస్తున్న సినిమా కావడంతో 'రూల్స్ రంజన్'పై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన 'నాలో నేనే లేను', 'సమ్మోహనుడా', 'ఎందుకురా బాబు' పాటలు ఒక దానికి మించి ఒకటి అన్నట్లుగా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకొని సినిమాపై అంచనాలను పెంచేశాయి. సోమవారం(సెప్టెంబర్ 4న) మీడియా సమావేశం నిర్వహించిన చిత్ర బృందం సినిమా విడుదల తేదీని ప్రకటించింది. ఈ సినిమాని సెప్టెంబర్ 28న విడుదల చేస్తున్నట్లు ఏ.ఎం. రత్నం చేతుల మీదుగా విడుదల తేదీని వెల్లడించారు. అలాగే ఈ సందర్భంగా మీడియా కోసం ప్రత్యేకంగా నాలుగో పాటని ప్రదర్శించారు. గత మూడు పాటల్లాగే నాలుగో పాట కూడా కట్టిపడేసింది. 'రూల్స్ రంజన్' నుంచి విడుదలవుతున్న ఒక్కో పాట సినిమాపై అంచనాలను ఆకాశాన్నంటేలా చేస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్ర ట్రైలర్ విడుదల తేదీని ప్రకటించారు మేకర్స్. 'రూల్స్ రంజన్' చిత్ర ట్రైలర్ ను సెప్టెంబర్ 8న ఉదయం 11:22 గంటలకు విడుదల చేయనున్నట్లు తెలుపుతూ ఒక కొత్త పోస్టర్ ను వదిలారు. పోస్టర్ లో కిరణ్ అబ్బవరం, నేహా శెట్టి లుక్స్ ఆకట్టుకుంటున్నాయి.

అసలే కిరణ్ అబ్బవరంనేహా శెట్టి కలయికలో వస్తున్న సినిమా, పైగా పాటలు పెద్ద హిట్ అయ్యాయి. దానికి తోడు సినిమా విడుదల తేదీ సందర్భంగా చిత్ర బృందం మాట్లాడిన మాటల్లో ఈ సినిమా పట్ల ఉన్న నమ్మకం చూస్తుంటే.. ఘన విజయం సాధించడం ఖాయమనిపిస్తోంది. రోజురోజుకి అంచనాలు పెరుగుతూ ప్రస్తుతం ఈ సినిమాపై నెలకొన్న బజ్ తో.. ట్రైలర్ ఎలా ఉండబోతోందనే ఆసక్తి అందరిలో నెలకొంది. కథానాయకుడు కిరణ్ అబ్బవరం గత చిత్రాలకు, ఇమేజ్ కు భిన్నంగా ఈ చిత్రం సరికొత్తగా ఉండటంతో పాటు, పూర్తి స్థాయి వినోద భరితంగా ఉంటుందని చిత్ర నిర్మాతలు తెలిపారు. భావోద్వేగాలు, ప్రేమ, హాస్యం, అద్భుతమైన సంగీతం కలగలిసిన ఈ విందుభోజనం లాంటి చిత్రం కుటుంబ ప్రేక్షకులను, యువతను ఆకట్టుకుని ఘన విజయం సాధిస్తుందని చిత్రబృందం నమ్మకం వ్యక్తం చేసింది. వెన్నెల కిషోర్, హైపర్ ఆది, వైవా హర్ష, నెల్లూరు సుదర్శన్, సుబ్బరాజు, అజయ్, గోపరాజు రమణ ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. అన్నూ కపూర్, సిద్ధార్థ్ సేన్, అతుల్ పర్చురే, విజయ్ పాట్కర్, మకరంద్ దేశ్‌పాండే, అభిమన్యు సింగ్ మరియు గుల్షన్ పాండే సహా పలువురు హిందీ నటులు కూడా రూల్స్ రంజన్‌లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ గా దులీప్ కుమార్, ఆర్ట్ డైరెక్టర్ గా ఎం. సుధీర్ వ్యవహరిస్తున్నారు.
తారాగణం: కిరణ్ అబ్బవరం, నేహా శెట్టి, మెహర్ చాహల్, వెన్నెల కిషోర్, సుబ్బరాజు, హైపర్ ఆది, వైవా హర్ష, అన్నూ కపూర్, అజయ్, అతుల్ పర్చురే, విజయ్ పాట్కర్, మకరంద్ దేశ్‌పాండే, నెల్లూరు సుదర్శన్, గోపరాజు రమణ, అభిమన్యు సింగ్, సిద్ధార్థ్ సేన్



## స్కంద 28న విడుదల

బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని మోస్ట్ ఎవైటెడ్ మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'స్కంద'ది ఎటాకర్. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ నిర్మిస్తున్న ఈ చిత్రం థియేట్రికల్ రిలీజ్ కోసం బెస్ట్ డేట్ ని లాక్ చేశారు. డెడ్లీ కాంబినేషన్‌లో రూపొందిన ఈ క్రేజీయస్ట్ ప్రాజెక్ట్ సెప్టెంబర్ 28న విడుదల కానుంది. స్కంద గురువారం విడుదల కానుంది కాబట్టి లాంగ్ వీకెండ్ అడ్వాంటేజ్ వుంటుంది. ఆ తర్వాత సోమవారం (గాంధీ జయంతి) సెలవు. దసరా సెలవులు కూడా కలిసిరాబోతున్నాయి. ఈ రకంగా ఈ హైబడ్జెట్ ఎంటర్‌టైనర్ కి ఇది పర్ఫెక్ట్ డేట్. రిలీజ్ డేట్ పోస్టర్ లో రామ్, శ్రీలీల అందమైన చిరునవ్వులు చిందిస్తున్నారు. పంచెకట్టులో రామ్ చాలా కూల్‌గా కనిపిస్తుండగా, శ్రీలీల గాగ్రా చోళీలో చాలా అందంగా కనిపిస్తోంది. ఇద్దరూ ఆహ్లాదకరమైన చిరునవ్వుతో కనిపిస్తున్నారు.ఈ సినిమా పాటలు, టీజర్, ట్రైలర్‌లకు ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. ట్రైలర్ విడుదలయ్యాక క్రేజ్ మరింత పెరిగింది. స్కంద రామ్ కి మోస్ట్ ఎక్స్‌పెన్సీవ్ సినిమా. ఈ చిత్రం ప్రీరిలీజ్ బిజినెస్‌లో కూడా రికార్డ్ సృష్టించింది. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి ఈ చిత్రాన్ని భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ఎస్‌ఎస్ థమన్ సంగీతం అందించగా, సంతోష్ డిటాకే కెమెరామెన్ గా పని చేస్తున్నారు. ఈ చిత్రాన్ని జీ స్టూడియోస్ సౌత్, పవన్ కుమార్ సమర్పిస్తున్నారు. తమ్మిరాజు ఎడిటర్. స్కంద తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో పాన్ ఇండియా విడుదల కానుంది. తారాగణం: రామ్ పోతినేని, శ్రీలీల, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, గౌతమి, ప్రిన్స్, తదితరులు

## సుధీర్ బాబు.. మా నాన్న సూపర్ హీరో షూటింగ్ పూర్తి

సుధీర్ బాబు హీరోగా లూజర్ సిరీస్ ఫేమ్ అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వంలో చేస్తున్న యూనిక్ కంటెంట్ మూవీ 'మా నాన్న సూపర్ హీరో'. CAM ఎంటర్‌టైన్‌మెంట్ తో కలిసి వి సెల్యులాయిడ్స్ బ్యానర్ పై సునీల్ బలుసు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మా నాన్న సూపర్ హీరో షూటింగ్ పూర్తి అయిన సందర్భం గా చిత్ర యూనిట్ తో ఉన్న సెల్ఫీస్ ,వీడియో హీరో సుధీర్ బాబు తన సామజిక మాధ్యమం లో షేర్ చేశారు.మా నాన్న సూపర్ హీరో పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. షూటింగ్ పార్ట్ పూర్తి కావడంతో మేకర్స్ త్వరలో ప్రమోషన్స్ గ్రాండ్ గా ప్రారంభించనున్నారు. ఫాదర్స్ డే సందర్భంగా మనసుని హత్తుకునే పోస్టర్ ద్వారా సినిమా టైటిల్ ను అనౌన్స్ చేశారు. ఈ చిత్రం తండ్రి కొడుకు మధ్య అనుబంధానికి నిజమైన అర్ధం చెబుతూ మనసుల్ని కదిలించే ఓ అద్భుతమైన ప్రయాణంగా ఉండబోతున్నట్టు టైటిల్ పోస్టర్ సూచిస్తూ సినిమాపై ఆసక్తిని పెంచింది.ఈ సినిమాలో సుధీర్ బాబు సరసన ఆర్ణ హీరోయిన్ గా నటిస్తోంది. సాయి చంద్, సాయాజీ షిండే, రాజు సుందరం, శశాంక్, ఆమని, అన్నీ ముఖ్య తారాగణం. సమీర్ కళ్యాణి సినిమాటోగ్రఫీ, జై క్రిష్ సంగీతం అందిస్తున్నారు. అనిల్ కుమార్ పి ఎడిటర్ కాగా, ఝూన్సీ గోజాల ప్రొడక్షన్ డిజైనర్. మహేశ్వర్ రెడ్డి గోజాల ఈ చిత్రానికి క్రియేటివ్ ప్రొడ్యూసర్.దర్శకుడు అభిలాష్ రెడ్డి కంకరతో పాటు ఎంవీఎస్ భరద్వాజ్, శ్రవణ్ మాదాల ఈ చిత్రానికి రైటర్స్. ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్న రాజు సుందరం మాస్టర్ కొరియోగ్రాఫర్ గా కూడా పని చేస్తున్నారు.త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని నిర్మాతలు అనౌన్స్ చేస్తారు.
తారాగణం: సుధీర్ బాబు, ఆర్ణ, సాయి చంద్, సాయాజీ షిండే, రాజు సుందరం, శశాంక్, ఆమని, అన్నీ





## నా పేరెంట్సే అడగలేదు

తమన్నాకు కోపమొచ్చింది. ఓ తుంటరి అభిమానికి సున్నితంగా క్లాస్ పీకారు. వివరాల్లోకెళ్తే.. ఇటీవల చెన్నయ్‌లో ఆమె ఫ్యాన్స్ మీట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభిమానులు ఆమెపై ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రతి ప్రశ్నకు తమన్నా ఓపిగ్గా, చలాకీగా సమాధానాలిచ్చారు. ఈ క్రమంలో ఓ అభిమాని మీపై వచ్చే నెగెటివ్ ప్రచారాలపై మీరెలా స్పందిస్తారు? అనడిగితే.. 'విమర్శించడం, ప్రశంసించడం వ్యక్తిగతానికి సంబంధించిన అంశాలు. వాటిని పెద్దగా పట్టించుకోవాల్సిన పనిలేదు. అయితే మరీ ఇబ్బందిగా అనిపిస్తే మాత్రం ఫీలవుతా? అంతకంటే ఏం చేయలేంకదా..' అని సమాధానమిచ్చారు. ఇంతలో మరొక యువకుడు.. మీరు పెళ్లెప్పుడు చేసుకుంటారు. మీకు తమిళనాడు అబ్బాయిలు నచ్చరా? అని అడిగాడు.. దాంతో కాస్త అసహనానికి లోనైన తమన్నా.. "నా లైఫ్ ప్రస్తుతం బావుంది. హ్యాపీగా ఉన్నాను. నచ్చడం నచ్చకపోవడం నా సొంత విషయం. మీకనవసరం కదా. నా పేరెంట్సే నన్నెప్పుడూ ఇలా అడగలేదు' అంటూ సున్నితంగా మందలించారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com